# తెలంగాణ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాల సంస్థ

ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాలలో 2025-2026 విద్యా సంవత్సరంలో

ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకొనే విద్యార్థులకు ప్రాథమిక సమాచారం.

**Rc.No. TGES.ACAD/VI Admisn/2025, Date:06-01-2025**

1. 2025-2026 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలో నడుపబడుతున్న (23) ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాలలో 6వ తరగతిలో గల 1380 సీట్లను నింపడానికి అర్హులైన విద్యార్థిని మరియు విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వార దరఖాస్తులు కోరబడుతున్నవి. అర్హత ప్రమాణాలు మరియు ప్రవేశ విధానం క్రింద ఇవ్వబడ్డాయి.

**6వ తరగతికి సంబంధించిన EMR పాఠశాలల జాబితా మరియు సీట్ల సంఖ్య:**

| క్ర. సం | జిల్లా | పాఠశాల పేరు | No of admission for 6th class -2024-25 | | |
|---|---|---|---|---|---|
| | | | బాలురు | బాలికలు | మొత్తం |
| 1 | అదిలాబాద్ | ఇ . యం ఆర్ . యస్. ఉట్నూర్ | 30 | 30 | **60** |
| 2 | కొమరం భీమ్ ఆసిఫాబాద్ | ఇ . యం ఆర్ . యస్. సిర్పూర్ - టి | 30 | 30 | **60** |
| 3 | అదిలాబాద్ | ఇ . యం ఆర్ . యస్. నార్నూర్ | 30 | 30 | **60** |
| 4 | భద్రాద్రి కొత్తగూడెం | ఇ . యం ఆర్ . యస్. గండుగులపల్లి | 30 | 30 | **60** |
| 5 | భద్రాద్రి కొత్తగూడెం | ఇ . యం ఆర్ . యస్. పాల్వంచ | 30 | 30 | **60** |
| 6 | భద్రాద్రి కొత్తగూడెం | ఇ . యం ఆర్ . యస్. గుండాల | 30 | 30 | **60** |
| 7 | భద్రాద్రి కొత్తగూడెం | ఇ . యం ఆర్ . యస్. టేకులపల్లి | 30 | 30 | **60** |
| 8 | నాగర్ కర్నూల్ | ఇ . యం ఆర్ . యస్. కల్వకుర్తి | 30 | 30 | **60** |
| 9 | మహబూబ్ నగర్ | ఇ . యం ఆర్ . యస్. బాలానగర్ | 30 | 30 | **60** |
| 10 | మహబూబాబాద్ | ఇ . యం ఆర్ . యస్. కురవి | 30 | 30 | **60** |
| 11 | మహబూబాబాద్ | ఇ . యం ఆర్ . యస్. సీరోల్ | 30 | 30 | **60** |
| 12 | మహబూబాబాద్ | ఇ . యం ఆర్ . యస్. బయ్యారం | 30 | 30 | **60** |
| 13 | కామారెడ్డి | ఇ . యం ఆర్ . యస్. గాంధారి | 30 | 30 | **60** |
| 14 | నిజామాబాద్ | ఇ . యం ఆర్ . యస్. ఇందల్ యి | 30 | 30 | **60** |
| 15 | సిరిసిల్ల | ఇ . యం ఆర్ . యస్. మర్రిమడ్ల | 30 | 30 | **60** |
| 16 | సిరిసిల్ల | ఇ. యం ఆర్. యస్. ఎల్లారెడ్డిపేట | 30 | 30 | **60** |
| 17 | అదిలాబాద్ | ఇ . యం ఆర్ . యస్. ఇంద్రవెల్లి | 30 | 30 | **60** |
| 18 | భద్రాద్రి కొత్తగూడెం | ఇ . యం ఆర్ . యస్. చెర్ల | 30 | 30 | **60** |
| 19 | భద్రాద్రి కొత్తగూడెం | ఇ . యం ఆర్ . యస్. దుమ్ముగూడెం | 30 | 30 | **60** |
| 20 | భద్రాద్రి కొత్తగూడెం | ఇ . యం ఆర్ . యస్. ముల్కలపల్లి | 30 | 30 | **60** |
| 21 | ఖమ్మం | ఇ . యం ఆర్ . యస్. సింగరేణి | 30 | 30 | **60** |
| 22 | మహబూబాబాద్ | ఇ . యం ఆర్ . యస్. కొత్తగూడ | 30 | 30 | **60** |
| 23 | మహబూబాబాద్ | ఇ . యం ఆర్ . యస్. గూడూరు | 30 | 30 | **60** |
| | | మొత్తం | **690** | **690** | **1380** |

## I. 6వ తరగతి ప్రవేశ అర్హత వివరాలు :

I. విద్యార్థుల వయస్సు తరగతివారిగా 31-03-2025 నాటికి ఈ దిగువ పేర్కొన్న విధంగా ఉండవలెను. (ఏప్రిల్ 1 తేదీ కూడా పరిగణించబడుతుంది)

| తరగతి | మార్చి 31 - 2025 నాటికి కనీస వయస్సు | మార్చి 31 - 2025 నాటికి గరిష్ట వయస్సు | అభ్యర్థులు ఈ సంవత్సరాల మధ్య జన్మించి ఉండాలి |
|---|---|---|---|
| 6వ తరగతి | 10 సంవత్సరాలు | 13 సంవత్సరాలు | 31st -03-2012 to 31-03-2015 |

**గమనిక :** వికలాంగ విద్యార్థులుకు గరిష్ట వయోపరిమితి రెండు సంవత్సరాలు సడలింపు ఉంటుంది.

2. 6వ తరగతిలో ప్రవేశం కోరుకొనే బాల బాలికలు 2024-25 or 2023-24 విద్యా సంవత్సరంలో 5వ తరగతి ఏదైనా ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన స్కూలులో చదివి ఉండాలి లేదా విద్యా హక్కు చట్టం 2009-నందు సెక్షన్ 4 ప్రకారం విద్యార్థి ఇంటివద్దనే 5వ తరగతి చదివిన వారు కూడా అర్హులు. ఐతే విద్యార్థి యొక్క తల్లిదండ్రులు / సంరక్షకుడు డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుంది.
3. అభ్యర్థిని ఏ పాఠశాల నుండి బహిష్కరింపబడి వుండకూడదు.
4. ఎంపిక పరీక్ష లో వచ్చిన మార్కు లు మరియు రిజర్వేషన్ల ఆధారం గా రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న ఏదైనా EMRS విద్యాలయం లో అభ్యర్థికి ప్రవేశం కేటాయించబడుతుంది.
5. వార్షిక ఆదాయం : ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి తల్లిదండ్రుల ఆదాయం అర్బన్‌లో సంవత్సరానికి రూ. రెండు లక్షలు (2 లక్షలు) మరియు గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షలు మించకూడదు.
6. 6 వ తరగతి కంటే ఎక్కువ చదివిన & చదువుతున్న విద్యార్థులు VI తరగతిలో ప్రవేశ పరీక్షకు అనర్హులు మరియు అట్టి వారికి VI తరగతిలో ప్రవేశం కూడా అనుమతించబడదు మరియు అలాంటి విద్యార్థుల ను గూర్చిన యెడల వెంటనే అడ్మిషన్ రద్దు చేయబడుతుంది.
7. ఒక పిల్లవాడు ఒకటి కంటే ఎక్కువ రిజర్వేషన్ వర్గాలకు చెందినట్లయితే, అతను/ఆమె అత్యధిక రిజర్వేషన్ శాతంతో వున్న ఏదైన ఒక రిజర్వేషన్ కేటగిరీ ప్రయోజనాన్ని మాత్రమే పొందేందుకు అనుమతించబడతారు.

## II. సీట్ల రిజర్వేషన్ వివరాలు :

**జనవరి - 2025 EMRS మార్గదర్శకాలు మరియు 15వ పాలకమండలి సమావేశం యొక్క ఆమోదం ప్రకారం:**

| Reservation in Admission | | | As approved by NESTS | |
|---|---|---|---|---|
| **Sl. No** | **Reservation Category for the State** | **(i) In % (for 60** | **(ii) Total Seat for** | **In terms of seats in class VI (out of 60 seats)** |

| | | seats) | particular category (i) Of 60 Seats | (iii) Block (50%) 50%of (ii) | (iv) District (30%) 30% of (ii) | (v) State (20%) 20% of (ii) |
|---|---|---|---|---|---|---|
| 1. | ST Children | 80% | 48 | 24 | 15 | 09 |
| 2. | Children belonging to PVTG communities | 5% | 3 | 2 | 1 | 0 |
| 3. | i. Children belonging to DNT/NT/SNT/ community. | 5% | 3 | 2 | 1 | 0 |
| 4 | a. Children who have lost their parents to LWE*/ insurgencies/ Covid,<br>b. Children of widows,<br>c. Children of Divyang parent, others e.g. Land donor, orphan child etc. | 7% | 4 | 2 | 2 | 0 |
| | d. Land donor | 3% | 2 | 1 | 1 | |
| | మొత్తం | **100** | **60** | **31** | **20** | **09** |

**గమనిక :**వీరిలో తీవ్రవాదుల దాడులలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు, ప్రాణాలు కోల్పోయిన పోలీస్, పేరా మిలటరీ, సాయుధ దళా సిబ్బంది మరియు కోవిడ్ వలన తల్లిదండ్రులని కోల్పోయిన విద్యార్థులకు, తండ్రిని కోల్పోయి కేవలం తల్లి సంరక్షణలో గల విద్యార్థులకు కూడా అవకాశం కల్పించబడును.

(A) **ఏకలవ్య విద్యాలయానికి భూమి ఉచితంగా ఇచ్చిన దాతల పిల్లలకు, అదే ఏకలవ్య విద్యాలయం లో కేటాయించబడ్డాయి.** ఇవి కూడా వ్రాత పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తారు. **ఈ సీట్లకు గిరిజన విద్యార్థులే కాకుండా అందరు దరఖాస్తు చేసుకోవచ్చును.**

(B) మొత్తం (60) సీట్లలో 5% అనగా (3 సీట్లలో విభిన్న సామర్థ్యం (Differently abled) గల ST విద్యార్థులకు (2) సీట్లు, ఇతరులకు (1) సీటు కేటాయించడం జరిగింది.

(C) రిజర్వేషన్ (iv) a, b & c లేదా (iv) d కింద అభ్యర్థులు అందుబాటులో లేకుంటే, మెరిట్ ఆధారంగా (iv)లోని ఏదైనా కేటగిరీ నుండి సీట్లు భర్తీ చేయవచ్చు.

(D) EMRSST-2025లో ఆయా రిజర్వేషన్ లకు తగినంత మంది విద్యార్థులు లేనట్లయితే, నిర్దిష్ట రిజర్వేషన్ వర్గానికి రిజర్వ్ చేయబడిన సీట్లు NESTS, MoTA యొక్క అడ్మిషన్ మార్గదర్శకాల ప్రకారం ఇతర రిజర్వేషన్ కేటగిరీలలోకి డి-రిజర్వ్ చేయబడతాయి.

### III. 6వ తరగతి ప్రవేశ పరీక్ష నమూనా (EMRSST):

| Type of Test | Number of Questions | Marks |
|---|---|---|
| మెంటల్ ఎబిలిటీ | 50 | 50 |
| ఆరిథమెటిక్ | 25 | 25 |
| ఇంగ్లీషు మరియు తెలుగు | 25 | 25 |
| **Total** | **100** | **100** |

ప్రశ్నా పత్రం NCERT/ SCERT/ CBSE ఐదవ తరగతి సిలబస్ ఆధారం గా వుంటుంది.

## IV. దరఖాస్తు విధానం:

8. విద్యార్థులు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే https://tsemrs.telangana.gov.in/వెబ్‌సైటు ద్వారా, Rs. 100/- రుసుము చెల్లించి సమర్పించవలెను.

## V. పరీక్ష కేంద్రాలు :

9. జిల్లాల్లో గుర్తించిన ఏకలవ్య గురుకుల విద్యాలయాల లు పరీక్షా కేంద్రాలుగా వుంటాయి. వాటి వివరాలు తర్వాత వెబ్సైట్ ద్వారా తెలియజేస్తారు

## VI. తాత్కాలిక తేదీల వివరాలు

| Sl.NO | DESCRIPTION | DATES |
|---|---|---|
| 1 | నోటిఫికేషన్ తేదీ | 16.01.2025 |
| 2 | ధరఖాస్తు ప్రారంభ తేదీ | 17.01.2025 |
| 3 | ధరఖాస్తు చివరి తేదీ | 16.02.2025 |
| 4 | హాల్ టిక్కెట్స్ జారీ | One week before the Entrance test |
| 5 | ప్రవేశ పరీక్ష | 16.03.2025 |
| 6 | ఫలితాల విడుదల | 31.03.2025 |
| 7 | మొదటి దశ ప్రవేశాలు | 15.04.2025 |

## VII.ఇతర ముఖ్యమైన సూచనలు:

1. బాలురకు మరియు బాలికలకు సీట్ల సంఖ్య సమానంగా ఉంటుంది.
2. విద్యా బోధనా అంతా ఇంగ్లీష్ మీడియంలో మరియు సి.బి.ఎస్.సి లో ఉంటుంది.
3. VI తరగతికి ప్రవేశం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సెలక్షన్ టెస్ట్ (EMRSST) అనే ప్రవేశ పరీక్ష ఆధారంగా చేయబడుతుంది. EMRS లలో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు EMRSST-2025కి హాజరు కావాలి మరియు అర్హత సాధించాలి.
4. రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులందరికి నిర్దిష్ట రిజర్వేషన్ లేకుండా మెరిట్ ప్రకారం సీట్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థికి సంబంధించిన జిల్లాలో ఈ ఏకలవ్య గురుకుల విద్యాలయం లేకపోయినా సమీపంలో గల ఏకలవ్య గురుకుల విద్యాలయంలో చదవడానికి దరఖాస్తు చేసుకోవచ్చును. ఆయనపటికి ప్రతి ఏకలవ్య గురుకుల విద్యాలయం నందు గల సీట్లలో మెరిట్ ఆధారంగా స్థానిక జిల్లా, తాలుకా, మండలం వారికి మెరిట్ ఆధారంగా ఇవ్వబడతాయి.
5. రాష్ట్రవ్యాప్తంగా రిజర్వేషన్ పట్టికలో పేర్కొన్న రిజర్వేషన్ వర్గాలకు చెందిన అభ్యర్థులు EMRSST ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.ఈ ప్రవేశం పూర్తిగా మెరిట్‌పై మాత్రమే ఆధారపడి ఉంటుంది.

6. విద్యార్థులు దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే https://[illegible]rs.telangana.gov.in/వెబ్‌సైటు ద్వారా సమర్పించవలెను.
7. ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకోవాలనుకునే ప్రతి అభ్యర్థి చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ రుసుము రూ.100 (వంద మాత్రమే).
8. దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించడానికి కేవలం రుసుము చెల్లించడం సరిపోదు. ఆన్‌లైన్‌లో రుసుము రూ.100/- చెల్లింపును విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా ఆన్‌లైన్ దరఖాస్తును పూర్తిగా పూరించాలి.
9. అసంపూర్తి గా నింపిన దరఖాస్తు ఫారమ్‌లు సాధారణంగా తిరస్కరించబడతాయి
10. విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించినప్పుడు ప్రాధాన్యతా క్రమంలో ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో చేరదలచుకున్నారో వాటి ప్రాధాన్యతలు నింపవలసి ఉంటుంది. ప్రాధాన్యతా క్రమాన్ని బట్టి మరియు వ్రాత పరీక్షలో పొందిన మార్కులు మరియు రిజర్వేషన్ల ఆధారంగా మాత్రమె ప్రవేశం కల్పించబడుతుంది.
11. అభ్యర్థులు దరఖాస్తు చేసిన వెంటనే నింపిన దరఖాస్తు ఫారమ్ యొక్క ప్రింటవుట్ తీసుకోవాలని సూచించట మైనది.
12. EMRSST కోసం పరీక్షా కేంద్రాల జాబితా మరియు ఎంపిక చేసిన విద్యార్థుల జాబితాలు TGES వెబ్‌సైట్ ద్వారా తెలివయజేయబడతాయి.
13. తెలంగాణ ఏకలవ్య విద్యాలయాల సంస్థ నిర్ణయించిన తేదీల ప్రకారం అడ్మిట్ కార్డులు TGES వెబ్‌సైట్ లో అందుబాటులో ఉంచబడతాయి.
14. ఎంపికైన విద్యార్థుల యొక్క నివాసం, వయస్సు, అర్హత మొదలైన ధృవీకరణ పత్రాల పరిశీలన సంబంధిత ఏకలవ్య విద్యాలయంలో చేయబడుతుంది,
15. విద్యార్థులు తప్పుడు ధ్రువీకరణ పత్రములతో ప్రవేశము పొందినచో, తదుపరి ఏ దశలోనైనా అట్టి ప్రవేశమును రద్దు చేసి, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటకు అధికారం ప్రధానాచార్యులకు కలదు
16. తెలుగు మీడియం లో చదివిన విద్యార్థులు కూడా వ్రాత పరీక్షకు అర్హులు.
17. ఏదైనా వ్యత్యాసాల విషయంలో సెక్రటరీ, TGES నిర్ణయమే అంతిమం.

సం /-

**శ్రీమతి . కె. సీతా లక్ష్మి , ఐ. ఏ. యస్,**

**కార్యదర్శి,**

**తెలంగాణ ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల సంస్థ.**